# రైతులను పీడించే ఋణభారం-కుమరప్ప కమిటీవారి విచారణ

కుమరప్ప కమిటీవారి వ్యవసాయ సంస్కరణల నివేదికలోని ఐదో అధ్యాయంలో కొంతభాగం గత రెండువారాలలో ప్రకటించబడింది. రైతు ఆదాయాన్ని పెంపుచేయటానికి అప్పిచ్చువానిది ముఖ్యమైన దోపిడిని—అధిక వడ్డీలతో రైతులను పీల్చివేయడం ఒకవైపు పండినధాన్యాన్ని తానే బజారులో విక్రయించి తద్వారా లాభంపొందడం ఇంకొకవైపు – దీనిని అరికట్టడం అవసరమని కుమరప్పకమిటీవారు సూచించారు. 1930 సం|| నాటి ఆర్థికమాంద్యం, 1942–49 లో జరిగిన రెండో ప్రపంచయుద్ధం, – రైతుల ఋణగ్రస్తత మీద ఎలా పనిచేశాయో, రైతుల ఋణవిమోచనకై ఏ విధమైన కృషిజరిగిందో గత వారంలో వివరించబడింది. ఇక ఈ వ్యాసం చదవండి... —ఎడిటర్.

## ఇతర రాష్ట్రాలలో విచారణ

యు. పి. ప్రభుత్వం, శ్రీ ఆచార్య నరేంద్రదేవ్ అధ్యక్షతన గ్రామీణ ఋణవిచారణ సంఘాన్ని నియమించింది. వీరి విచారణ పూర్తికావటానికి ఒకటిన్నర సంవత్సరం పడుతుంది. ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వుబ్యాంక్ సర్క్యులర్లకు జవాబివ్వలేదు.

ఈ కమిటీవారికి సాక్ష్యమిచ్చిన శ్రీ వీరబహాదూర్ సింగ్, తాను 1945 లో యు. పి. రాష్ట్రంలో స్వయంగా జరిపిన పరిశీలనానుభవంలో కొన్ని లెక్కలు తెలిపారు. ఆయన తెలిపిన లెక్కలనుబట్టి ఈక్రింద ఇవ్వబడిన పట్టికలోని అంకెలు, యుద్ధకాలంలో వస్తువుల ధరలుతీవ్రంగా పెరిగిపోవడం వ్యవసాయదారులకు ఏ విధంగానూ లాభకరం గాలేదనీ, ఋణభారం కొంతతగ్గినా, ధనరూపకమైన అప్పులను తగ్గిపోలేదు.

అప్పులపాలైన వివిధవర్గాలవ్యవసాయదారుల సంఖ్య నూటికి ఎంతమందనేది–(1945కు):–

| జిల్లా | వర్గం (ఇ) | వర్గం (ఆ) | వర్గం (అ) |
|---|---|---|---|
| గోరఖ్‌పూర్ | 68% | 45% | 25% |
| అజాంగర్ | 49% | 53% | 23% |
| ఆగ్రా | 40% | — | — |
| మీరట్ | 86% | 62% | 67% |
| ఝాన్సీ | 70% | 61% | 41% |
| ఈటావా | 51% | — | — |

సూచన:—వర్గం (ఇ) అనగా $2\frac{1}{2}$ ఎకరాలు అంతకులోబడిన భూమిగల రైతులు, వర్గం (ఆ) అనగా 5 మొదలు 7 ఎకరాలుండే రైతులు, వర్గం (అ) అనగా 7 ఎకరాలకు పైబడిన భూమిగలరైతులు.

1948 లో హాంకాంగ్ సోషలిస్టుపార్టీ తరఫున శ్రీ బి. యస్. మాథ్యూస్ వ్రాసిన "వ్యవసాయ ఐశ్వర్యపు బూటకం" అనే కరపత్రానికి ఉపోద్ఘాతంలో ప్రొఫెసరు సి. యన్. వకీల్ ఇలా అన్నారు:

"ఉండేవి గిట్టుబాటుగాని చిన్న చిన్న పొలాలు: సేద్యమా, వర్షదేవుని దయా ధర్మాల మీద ఆధారపడి జరగవలసివుండె: అందుచేత మన దేశంలో సామాన్య రైతుకుపండే పంటలో అతిస్వల్పం మాత్రమే అమ్మకోడానికి మిగులుతుంది. నవక ఆహారపదార్థాల ధరలు విపరీతంగా పెరిగి ఇందువల్ల అతనికి కలిగే ప్రయోజనం ఏముంది"

వ్యవసాయదారులయొక్క ధనరూపకమైన ఋణభారం ఏ పరిస్థితిలోవుండేదీ నిర్ణయించడానికి ఆధారంగా కావలసినంత లెక్కలవివరం మావద్ద లేకపోయినా, ధనరూపకమైన ఋణభారం తగ్గిపోలేదనే అభిప్రాయం ప్రకటిస్తూ మాకు వివిధ రాష్ట్రాలలో సాక్ష్యమిచ్చినవారు తెల్పిన ఈ క్రిందివిషయాలను మేము ఒప్పుకొంటున్నాం.

(1) ధాన్యపుధరల పెరుగుదలతో పోల్చితే, సేద్యపుఖర్చు, బ్రతుకుదెరువుఖర్చు చాలా ఎక్కువగా హెచ్చిపోయింది.

(2) మనదేశంలో ఎక్కువపంటలు పండించడానికి యోగ్యమైనభూమి ఎక్కువగా లేకపోవడంవల్ల రైతు, తనకు అవసరమైన ఆహారపదార్థాలన్నీ తనే పండించడు. అందుచేత, యుద్ధకాలపు ధరల పెరుగుదల రైతుకు ఐశ్వర్యదాయకం కావడానికిబదులు, దారిద్ర్యానికే దారితీసింది.

(3) వ్యవసాయ కూలీల జీతాలు ఎక్కువ చేయబడ్డా, వారికిచ్చేకూలీ ధాన్యరూపకంగా ఇస్తే నేతప్ప వచ్చేలాభం ఏమీలేకపోయింది.

షా విచారణసంఘంవారు జారీచేసిన ప్రశ్నావళికి రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన సమాధానాలలో, వ్యవసాయకూలీల జీతాలు, ఆహారపదార్థాల ధరల పెరుగుదల నిష్పత్తిననుసరించి పెంపుచేయబడ్డాయని తెలిపాయి. ఈ అభిప్రాయాన్ని బలపరచటానికి మాకేలాటి ఆధారం కనిపించడంలేదు. (తరువాతి అధ్యాయంలో ఈ విషయాన్ని వివరంగా వ్యాఖ్యానిస్తాం).

(4) "నిలబడిపోయిన అప్పులు తగ్గిపోవడం చెల్లులు ఎక్కువకావడం, కాలంమీరిన బాకీలు అధికంగా తగ్గిపోవడం—వీటిని గ్రామస్థుల ఋణగ్రస్తత చాలావరకు తగ్గిపోయినట్లు సమన్వయించబడ్డాయి. ఇలా పరిగణించడంలో సామాన్యంగా జరిగే ఒక పొరపాటు ఏమంటే, సహకార సంస్థలలో అప్పుతీసుకొనేవాడికి ఏర్పడే అన్యాయమవుతుందో, ఇతరత్రా అప్పుతీసుకొన్నవాడికీ అదే అన్యాయమవుతుందని అనుకోడం. సహకార సంస్థల్లో అప్పు తీసుకొన్నవాడి విషయంలో, సహకారశాఖవారిచే అతని అప్పుతీర్చుకోగలశక్తి విశదంగా తీర్మానించబడి అతడు అప్పుతీర్చుకోగలవారిలో ఉత్తమశ్రేణికి చెందివుంటున్నాడనే సంగతి గమనించబడటంలేదు. వాళ్ళకు అసలు అప్పులివ్వబడ్డాయన్న విషయమే వారి ఆస్తిని గూర్చి, వారితీర్చుకోగలశక్తినిగూర్చి ఎక్కువగా తెల్పుతూంది. కానీ ఋణగ్రస్థులైన రైతులు ఎక్కువమంది అధికంగా అప్పులలో మునిగిపోయి వుండటంవల్ల సహకార సంస్థలు–ప్రత్యేకంగా

—తరువాత 14-వ పేజీలో

## ఆదేశం

❊

"మధురకవి చక్రవర్తి"

సోమారెడ్డి సుందరరామిరెడ్డి.

★

ఆదేశం ఆదేశం
నాదేశానికి ఆదేశం
ఉగాది పండుగ సందేశం
ఖరవర్షానికి ఉపదేశం
వికృతిచేష్టకు వికారులైన
నాయకులార! వినాయకులార
బ్లాక్‌మార్కెటీర్ పందల్లార
పదవులకెగబడు ఖడవల్లార
ఖద్దరు బురఖారాయల్లారా
కమ్యూనిస్టుభాయిల్లార
సోషలిస్టు లౌ సోదరులార
కపట వేషములుమానండి
కన్నులుతెరచి చూడండి
ఖరవర్షంబిదె వస్తుంది
గాడిద తన్నులు తంతుంది
ఎండిన మనసుల
ఎముకల ప్రోవుల
ఆకటి సెగలకు
ఆహుతియౌతూ
అకృత్యానికి
హతమైపోతూ
అన్నంకోసం ఆక్రోశిస్తు
ఆకాశానికి అరుపులుచాస్తూ
వికృతివర్షపు ఎడారులందు
బ్రతుకుటానతోవయనంజేసి
జై ఖర! జై ఖర! జై ఖర! అంటు
ఖరవర్షమనీగడప మెట్టినవి
స్వార్థబుద్ధిగల గార్దభాలవి
త్రోసిపుచ్చుకు వాటివి నీవు
అన్నాతురులే ఆర్తులవారు
ఆదరింపుమా! అనాదరింపక
ఎడారినీ పాలనంబులో
ఎంతోకీర్తి గడింపగలావు!
ఖరవర్షమా! ఓ ఖరవర్షండా
ఇదే ఇదే నా ఉపదేశం
ఇదేనేడు నా ఆదేశం

—





ఉగాది అభివందనాలు

సకల విధములైన పుస్తకాలు,
స్టేషనరీ వస్తువులు సరసమైన ధరలకు
అందజేసేవారు

శ్రీ వాణీ బుక్ డిపో

స్టేషనర్సు & బుక్ సెల్లర్సు.

ట్రంకురోడ్డు — నెల్లూరు

ప్రొప్రయిటర్లు :

చుండి సుబ్బారావు – రాయసం వెంచుసుబ్బారాయుడు.

4-వ వారం

ఆంధ్ర — నైజామ్ — మైసూరు రాష్ట్రములలో
విజయభేరి మ్రోగించుచున్నది

విజయా వారి

పాతాళ భైరవి

ఎన్నిసార్లు చూచినను తనివితీరని రసిక పేశలము,
ఎన్నిసార్లు చూచినను తృప్తినిచ్చు రసవత్తర చిత్రము.

డైరెక్టర్ : కె. వి. రెడ్డి, B. Sc., (Hons).

నిర్మాతలు : నాగిరెడ్డి & చక్రపాణి.

# ఉగాది బిరుదావళి

*** చిత్రగుప్తుడు ***

## —ఆంధ్ర—

అద్యతన వాతావరణ కలుషిత సర్వదుర్గంధ చండాల రాజకీయ వాతావరణస్థిత నిస్వార్థ ప్రతిభా విధూవణ

—బి. గోపాలరెడ్డి

శాస్త్రపాక పదకవిత్వ తర్కవిచార,

రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

జమీందారీనిర్మూలనకృషీ విజయ, రాజకీయ రంగ సకలవిధ సర్వతంత్ర స్వతంత్ర ప్రయోగదక్ష

—కళా

అసమాన త్యాగధైర్య పరిశోభిత, ప్రజావాంఛితరహస్య విజ్ఞానవిభవ, ఆంధ్రసమైక్యకృషి విచ్ఛిన్న నాయకాగ్రేసర

—పంతులు

నిరంతర నిస్వార్థ రైతుసేవక

—గొట్టిపాటి

ఆంధ్రవృద్ధ రాజకీయాస్థిరభావాన్విత, కమ్యూనిస్టువక్ష ప్రతిఘటనాధురీణ,

—కాళేశ్వరరావు

త్రిముఖారాజకీయాభిరుచి జిహ్వాచాపల్య స్వభావ, బహిర్నటనాసాధుస్వరూప

—అంజయ్య

విశాల దృక్పథరహిత శోభితాయమాన

—లక్ష్మీనారాయణ

అఖండమంత్రతంత్ర ధైర్యసాహస రాజకీయ విజ్ఞాన విరాజిత

—కడపరా మసుబ్బమ్మ

వృద్ధరాజకీయ సాగరాపోశనాగస్త్య

—సాంబమూర్తి

ఆంధ్రమహిళా సార్వభౌమి

—దుర్గాబాయమ్మ

న్యాయ, సారస్వతోభయరంగ సమ ప్రతిభా విశేష భాసురాలంకార

—న్యాయమూర్తి రాజమన్నార్

జమీందారీసమస్యానిరోధకప్రవీణ, నిర్దుష్ట పంథుల శిష్యాగ్రణీదక్ష

—తెన్నేటి

గ్రామస్వరాజ్యపంచాయితీ చట్టవిధాత, గుంటూరు కలుషిత రాజకీయమహాప్రవాహ తరంగ డోలికా విహారాంతరంగ

...చంద్రమౌళి

కృష్ణాతరంగశీకర సదృశ శీతల మృదుమధురోపన్యాస మాత్రభాసుర

—బౌద్ధవాఙ్మయబ్రహ్మ

★

## —నెల్లూరు—

ఆంధ్రసభాభ్యుదయార్థ సకల సద్గుణ కార్య సంఘటిత ప్రాభవోపేత

—పి. వి. కృష్ణయ్య


ఉగాది అభివందనాలు

గౌతమీ — క్రాంతి సంయుక్త నిర్మాణం

(తెలుగు) ఈర్ష్య (అరవం)

యదార్థజీవితశోభలో అంతర్లీనమైన విషాదఛాయలను ప్రతిబింబితంచేసే మహత్తర సాంఘికగాథ.

—: తారాసందోహం :—

నారాయణరావు - కృష్ణవేణి - ముక్కామల - లక్ష్మీకాంతం

నటేశయ్య - కౌసల్య - బేబీ రాజ్యం.

కథ : రాయ్‌శాస్త్రీ; రచన - పర్యవేక్షణ : గోపీచంద్; కళ : వాలి;

ఛాయాగ్రహణం : రహమాన్; దర్శకత్వం : మోహన్.

ఈ ఉగాది శుభసమయంలో గౌతమీ — క్రాంతిపిక్చర్సుతరఫున,

తమ శ్రేయోభిలాషులైన ఆంధ్రప్రజలకు ప్రాడిపిలిమ్సు వారి

శుభాశీస్సులు

ప్రాజీఫిలిమ్సు, (మద్రాసు-2)

నెం 195/16 రు, తిప్పరాజువారివీధి — నెల్లూరు.


శిష్ట-దుష్టాశ్రయ కల్పభూజ

—ఏ. సి. సుబ్బారెడ్డి

ఇరుపక్షరాజకీయ ఉభయభాషాప్రవీణ—

—బొమ్మా శేషురెడ్డి

అచలిత అభినవ స్థాణుమూర్తి

—యన్. చెంచురామానాయుడు

స్వస్థానవ్యతిరేకపక్ష సమైక్యతా ఉదాసీన భావ, విశాలరాజకీయరంగ ప్రవేశ కుతూహల

—వంగల్లు కోదండరామరెడ్డి

అంతర్వాహిన్యచతుర్ముఖబ్రహ్మ, సకలకార్య నిర్వహణదక్ష, వివిధవర్గ సంతుష్టితత్పర

—కె. నారాయణరావు

అవిరత బహిర్గమన సంచార, నిరంతర హోటలోపకరణ సేకరణ ప్రయత్న

—కోమలవిలాస్

యల్.యస్. మైసూర్యాది అన్యవ్యాపారాన్వేషణానిమగ్న

—నేషనల్ లాడ్జి

ఆహార వ్యాపారాభ్యుదయదీక్షా ధురీణ

—నందనం

అనంత కాఫీహోటళ్ల నిర్మాణచతుర

—చంద్రభవన్

సుందర గృహనిర్మాణ మహత్కార్యక్రియ కళావిభవ

—మరుపూరు కోదండరామరెడ్డి

అవిరత పురాణ, అద్యతన, వివిధవిధపత్రికా కర్ణాంతర వాహిక

—నగరజ్యోతి

నిత్యనూతన సేకరణోపాయాన్మత్తచిత్త

—శ్రా. రా. నాథం

హిందూమహాసభాపునర్నిర్మిత ఆకాశసౌధ నిర్మాణ ఆలోచనానిమగ్న, సతత కాంగ్రెస్ దూషణాప్రలాప వ్యర్థకాలహరణాంతరంగ

—బిందు మాధవరావు

★

## —సినిమా—

ఆంధ్రాభిమానతార కాంచనమాలాజీవిత విధ్వంస, అద్యతన అఖిలభారత సినిమావ్యాపార ప్రభేరి

—జెమినీ వాసన్

నూతన చిత్రనిర్మాణ మర్మకళాచతుర

—కె. వి. రెడ్డి

ఏకైకాంధ్ర స్టుడియో నిర్వహణ కార్యదక్ష

—చక్రపాణీయుత నాగిరెడ్డి

దశాబ్దానంతర పునరాగమ, కర్ణాటకభీకర శృంగ సుఖవిభానీత, దర్శకవృద్ధ పితామహ

—హెచ్. యం. రెడ్డి

నిమ్నోన్నత ఆవర్తాపార సినిమాపరిశ్రమ పరిభ్రమణ సామర్థ్య ధైర్యసాహసోపేత

—శోభనాచలరాజా

ఫిలింప్రపంచ పర్యటన ప్రజ్ఞాధురీణ, దైవోపాత్త దర్శక

—వై. వి. రావు

నవ్యాంధ్రసినిమా కళోజ్జ్వలాభ్యుదయతార,

—జి. వరలక్ష్మి

ఆంధ్రరసజ్ఞాక్రాంత హిందీ నిష్కృష్టాధ్యక్ష తారగణాలాధిష్ఠిత కమనీయ కలకంఠకంఠి

—భానుమతి

ఆంధ్ర చారిత్రక చిత్ర నిర్మాణ కళాప్రతిష్ఠిత మృదుమధుర గ్రామ్యగీతి కాపటశోభిత

—'విశ్వానాడు' నాగయ్య

చిత్రకళామర్మ విజ్ఞానసార్వభౌమ

—టి. వి. యస్. శర్మ

అభ్యుదయచిత్ర దర్శకావతంస

—ప్రసాద్

మరుభూమి జలసేకరణ ప్రతిభాదక్ష, చిత్రకళావ్యాపార ప్రకాండ

—బలరామయ్య

లాస్య, నటన, సమాన ప్రతిభావిలసిత

—అంజలి

పాత్రోచితాభినయపోషిత

—కృష్ణవేణి

అతిమాత్ర హాస్యనటనాధురీణ

—శివరావ్

---

## ఆంధ్ర రాజకీయాలు

( మొదటి పేజీ తరువాయి )

చీల్చుతున్నారు. ఇది ముందు ఆంధ్రదేశానికి ఎంత ముప్పు తెచ్చిపెడుతుందో చూపడానికే, యీ శీర్షిక క్రింద మా రచనలన్నీ వుద్దేశించబడినాయి. ఆంధ్రనాయకులు యీ తరుణంలో ఐక్యత పొందాలని మేమెంత గాఢంగా వాంఛించింది, ఒకవేళ పోటీయే తప్పకుంటే గెలిచిన అభ్యర్థి అన్నివర్గాలతో కార్యవర్గాన్ని నిర్మించి అప్పుడైనా ఐక్యత కోసం ప్రయత్నించవలసి వుంటుందని మేము వెలిబుచ్చిన అభిప్రాయాన్ని అందరూ గమనించియే వుంటారు.

ఎవరిదైనగాని మా విమర్శ వుంటే యీ దృష్టితోనే వుంటుందిగాని, అన్యదృక్పథంతో గాదు.

---

## జమీన్ రైతుకు జాబులు

[ ఆఖరు పేజీ తరువాయి ]


అయన పేరు వేరుగా చెప్పినాము.


—మరుపూరు కోదండరామిరెడ్డి.


## మేము విచారించాం....

ఈ పాఠ్యకుడు శ్రీనివాసులురెడ్డిగారిని కలుసుకొని, పై విషయమును చూపించి అడుగగా అవిధంగా తాను చెప్పలేదని, రంగాగారికి ఓటు యిస్తానని వాగ్దానం చేయలేదని మాత్రం మరుపూరు కోదండరామరెడ్డిగారు ప్రశ్నిస్తే చెప్పానని, యీ వివరములు తానే కపత్రికకు పంపుతానని మాత్రం చెప్పినాడు. —సం. జ. రై.









[illegible]

# అమెరికా, రష్యా ఆబోతుల దెబ్బలాటల మధ్య కాశ్మీర్ లేగదూడ కాలు విరుగుతుందా? ★

## ఆంగ్లో-అమెరికన్ ముఠాల తెర వెనుక భాగవతంలో ఇండియాకు మోసం??

[illegible]



[illegible]

## అటంబాంబుకు అయ్యే ఖర్చుతో ...

[illegible]



[illegible]

## లోకాభిరామం

[illegible]

# రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక:
## 'జమీన్ రైతు'కు జాబులు

(1)

28-3-51 తేదిగల జమీన్ రైతు పత్రికలోని "ఆంధ్ర రాజకీయాలు" వ్యాసమును చూచినాను. యీ వ్యాసములో వ్రాయబడ్డసంగతులు చాలా అసంగతముగను, అసత్యములుగను వున్నవి.

కళా వారినిగురించి "తను చేస్తున్న ప్రతి ఎత్తు వల్ల కాంగ్రెసు ప్రతిష్ట తిలోదకాలువదల్తున్నాయని తెలిసినా.....ఏకరత్తో గొడ్డే నేను అనే వాదనవలయునది," అనివ్రాసిరి. కాని కళా వారి ఏచర్య విమర్శనార్హమైనదో స్పష్టీకరించలేదు ఎవరి ఎత్తులవల్ల కాంగ్రెసు ప్రతిష్టపోతున్నదో గమనించలేదు. ప్రకాశంగారు కాంగ్రెసును ధిక్కరించి చేస్తున్న చర్యలు (జమీన్ రైతు యిదివరలో విమర్శించినది.) కాంగ్రెసు అధిష్టానవర్గమునకు వారిచ్చిన నోటీసులు, వారి భాషణలు, వారి సంభాషణలు యివన్నీ కాంగ్రెసు ప్రతిష్టకు తిలోదకాలా, లేక కళావారు వీరినెదుర్కొంటూ చేయుచున్న కృషి కాంగ్రెసు ప్రతిష్టకు తిలోదకాలా? రంగాగారు ప్రకాశంగారితో కలియుట ప్రకాశంగారి విపరీత చర్యలను దోహదమిచ్చినటులకాదా?

"ఎత్తులు, జిత్తులు" మాటవిట్టుట సమంజసముగాదు. ఇందువిషయమై పేరుపెట్టి ఆలోచన చేస్తే బాగుంటుంది. అప్పుడు విచారణచేయవచ్చును సంజీవరెడ్డిగారి అభ్యర్థిత్వము నిర్ణయమైనతర్వాత ఒక మహాజరు సంతకముకాలేదు. మహాజరు ఎవరికి? ఎందుకు? అభ్యర్థిత్వము నిర్ణయముకాని పూర్వము ఎన్నిక త్వరలో జరపాలని కొందరు సభ్యులు కాంగ్రెసు అధ్యక్షునికి వ్రాసినారు. తరువాత తేదినిర్ణయమైనది. దీనిపై సంతకముచేసిన దాదాపు 90 మందిలో ఒక్క రాజాలురెడ్డిగారు తప్ప వేరెవ్వరు ఏ ప్రకటనచేయలేదు.

ఢిల్లీలో 17 గురు ఆంధ్రసభ్యులు పార్లమెంటులోనున్నారు. అందులో 12గురు, డిప్యూటీ మినిష్టరు తిరుమలరావుగారితోసహా సంజీవిరెడ్డిగారిని బలపరచుచున్నారు. శ్రీ డాక్టరు పట్టాభిగారు ఇదివరకేసంజీవరెడ్డిగారిని ఆశీర్వదించినారు. ఇక మిగిలినవలుగురిలో శ్రీ అనంతశయనంఅయ్యంగారు, మోటూరి సత్యనారాయణగార్లు ఏపక్షమునకు చెందమనిచెప్పిరి. ఇంకమిగిలినది అప్పికట్ల కోపాల్ గారొక్కరే రంగాగారి అనుయాయులు. శ్రీమతి దుర్గాబాయమ్మగారు విద్యావంతురాలు. స్వతంత్రులు. వారిఅభిప్రాయము సంజీవరెడ్డిగారిపట్ల అమూల్యమైనది.

ఢిల్లీ.
28-3-51 వి. కోదండరామిరెడ్డి

*** *** ***

(2)

సంపాదక మహాశయా,

మీరు అత్యంతము కావలసిన రంగాగారికి సంబంధం కలిగిన ఏ విషయంలోగాని, అటు గోపాలరెడ్డిగారుగాని, ఇటు జిల్లాగాని మీగణన రానివిషయము తెలిసింతే, మీరూ ఒప్పుకొన్నదే. కాని; అభిమానంతో అనవసరనిందలు పెట్టకూడదుగదా!

మీరు జిల్లాబోర్డు ఉపాధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డిగారు రంగాగారికి వాగ్దానంచేసి, భంగపరచినారని చాలాకటువుగా అన్నారు. ఆ యన కు అంత కపటనాటకం ఆడగలిగిన చతురతలేదని మన యిద్దరికీ తెలుసును. ఇదిగాక, ఆయనకు వంగల్లుకు, మంత్రి గోపాలయ్యకు పరస్పరం తగులుగాని వుంటే అంతలు మీరు బాగుగా తెలిసియున్నది. మీ అభిమానానికి రెండవ స్థానము గద్దెక్కివున్న ఎ. సి సుబ్బారెడ్డి - ఒకవేళ అభ్యర్థి అయి వుండినా, పొంగలసింతేగాని, వంగల్లు - మంత్రులనుకాదని, వారి జేరావదలిపోడనిగూడ మీకు తెలుసును.

ఇన్ని తెలిసివుండి శ్రీనివాసులురెడ్డి మంత్రి పక్షంగాదని ఒక్క ఎ. సి. మీద యీ నుతో రంగాగారి గూడెపుకాపు అవుతాడని వున్నిర్లూరి నిందించడం బాగులేదని మనవిచేస్తున్నా.

ఇక వాగ్దత్త విషయం. ఇది అపూర్వకల్పనా చమత్కృతి! తిరిమి టీవ కాకవిటీ సమావేశాల ఆదనులో, నేను - శ్రీనివాసులురెడ్డి - రంగాగారు ఒక గంట కాఫీఖానితోపాటు, హోటాపాణీఖానీతో ప్రొద్దుబుచ్చినాం. అక్కడ రంగాగారు - ఏ. సి. తనవిషయంలో మాటదప్పినందుకు ఏవగింపు, వంగల్లు ఢిల్లీలో కలిసిమెలసివుండికూడా తన ప్రక్కకురానందుకు నిష్ఠూరం వెళ్లబుచ్చినారే గాని శ్రీనివాసులురెడ్డిగారిని ఓటు అడుగలేదు- ఈయన వాగ్దానం చేయలేదు. ఇదీ జరిగిన సంగతి!

దీనితర్వాత రెడ్డిగారు రంగాగారినిగాని వారి అనుయాయులనుగాని కలుసుకోలేదని గట్టిగా చెప్పుతున్నారు. కాబట్టి మీరు వినుకిలిచే వ్రాసిన అసాగరపు చర్యకు అవకాశమేలేదు!

పోనీయండి; మీరు లోకవృత్తంలో ఆరితేరిన పట్టభద్రులుగదా! మన్నించి ఆదరించే మంతి వర్గాన్ని, అందుండే వంగల్లులోటి హితులను బంధువులను వదలి యీయన ఎట్లా విడిబడుతారనుకొన్నారు? శ్రీనివాసులురెడ్డి అంటాడు - "నాకు కావలసిన యీవర్గాన్ని వదలి, అపకారం (అక్షరాలా) చేసిన, నారాజకీయమార్గంలో పల్లేరు కాయలుచల్లిన రంగాగారికి ఎట్లా సహాయం చేస్తాను? వారు ఎట్లా ఆశపడినారు. నాకు వ్యక్తిపట్ల సానుభూతికలదుగాని, అలత్తినకే ఒత్తిచేసిన ఓబుల్ రెడ్డి గురువు రంగాగారికి నేను ఓటుచేస్తావనడం అవివేకము. అపకారికి ఉపకారం చేయుటానేటంతటి బుద్ధావతారాన్ని గాను" అనిమీకు తెలుపమంటారు.

మహోదయా,

సరేనా! ఆ పోహా తొలగించ గలిగినానా? ఇదేసంగతి శ్రీ ఓబుల్ రెడ్డిగారితో మొన్న నేను

— తరువాత 8-వ పేజీలో.





| | | |
|---|---|---|
| నెల్లూరు....వినాయకలో | బళ్లారి ... స్టార్ సినిమా | విజయనగరం ... ప్రభాత్ |
| విజయవాడ ... సరస్వతీపిక్చర్ ప్యాలెస్ | అనంతపురం ... శరదాటాకీస్ | మచిలీపట్నం ... సరస్వతీపిక్చర్ ప్యాలెస్ |
| గుంటూరు ... సరస్వతీపిక్చర్ ప్యాలెస్ | కడప ... లక్ష్మీటాకీస్ | బెంగుళూరుసిటీ... మూవీల్యాండ్ టాకీస్ |
| రాజమండ్రి ... శ్రీరామాటాకీస్ | ఏలూరు ... గోపాలకృష్ణ | చింతామణి ... డైమండ్ టాకీస్ |
| కాకినాడ ... పూర్ణాథియేటర్ | భీమవరం ... వెల్కం | చిక్ మాంగళూరు... గురునాథటాకీస్ |

డిస్ట్రిబ్యూటర్లు:—ఆంధ్ర: ప్రీమియర్ ఫిలిమ్స్ లిమిటెడ్-విజయవాడ—సీడెడ్: సరస్వతీటాకీస్ లిమిటెడ్, గుంతకల్.
మైసూరు: విజయలక్ష్మి & కంపెనీ-బెంగుళూరు—నైజాం: ప్రీమియర్ పిక్చర్సు, సికింద్రాబాద్.

ఇతరవివరాలకు:—సారథీఫిలిమ్సు లిమిటెడ్ - 18, రాజాబాదర్ ముదలిస్ట్రీట్ — టి. నగర్-మద్రాసు-17.


Printer & Publisher:- N. Sreeramamurthy, Zamin Ryot Power Press, 170, Thipparajuvari St. Nellore.